నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES




బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతున్న మంత్రి హరీశ్‌రావు

కష్ట కాలంలో పార్టీని కాపాడుకున్నవారిపైనే కాంగ్రెస్ అధిష్టానం భస్మాసుర 'హస్తం' పెట్టిందని ఆ పార్టీ టికెట్ ఆశించి భంగపడినవారిలో అసంతృప్తి భగ్గుమంటున్నది. ఎప్పటినుంచో ఉన్నవాళ్లను కాదని, నిన్నమొన్న చేరిన వారికి టికెట్లు ఎలా ఇస్తారంటూ తీవ్రస్థాయిలో అసమ్మతి రేగుతున్నది. కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటన అనంతరం ఎక్కువ స్థానాల్లో కలకలం రేగింది. నిరసనలు, నినాదాలు, వ్యతిరేక నిర్ణయాలు, రాజీనామాలు కొనసాగుతున్నాయి. '24గంటల్లోగా టికెట్ కేటాయించకుంటే తాడోపేడో తేల్చుకుంటాం.. అవసరమైతే స్వతంత్రంగా బరిలోకి దిగుతా'మని అల్టిమేటం జారీ చేసేదాకా పరిస్థితి వెళ్లింది.

- వరంగల్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# కాపాడుకునోళ్లపై భస్మాసుర హస్తం

## సీనియర్లను కాదని కొత్తవాళ్లకు పీఠం

- టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసమ్మతి సెగలు
- పరకాలలో ఇనగాల.. పశ్చిమంలో జంగా ఫైర్
- అనుచరులతో మీటింగులు.. సొంతంగా పోటీకి అడుగులు
- ఇనగాల ఇంటికి వెళ్లిన రేవూరి.. కలిసేందుకు నిరాకరించిన వెంకట్రాంరెడ్డి
- రేవూరికి వ్యతిరేకంగా ఇనగాల అనుచరుల నినాదాలు
- అధిష్టానం తరపున వెళ్లిన స్వర్ణ, నాయిని

మధ్య పేజీలో

- హుస్నాబాద్‌ను పొరుగోళ్లకు ఇస్తారా అంటూ అల్గిరెడ్డి ఆగ్రహం
- బీసీలకు మొండి 'చెయ్యి'పై కేయూ విద్యార్థుల మండిపాటు



# స్టేషన్‌ఘన్‌పూర్ గులాబీ కంచుకోట

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట అని.. ఇక్కడ ఎగిరేది గులాబీ జెండానేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఎట్లుండేది.. ఇప్పుడెలా ఉందో ఆలోచించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి కలిసిపోయి ఇక్కడ బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు.

- స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/చిల్పూరు, అక్టోబర్ 28

- ఇక్కడ ఎగిరేది బీఆర్ఎస్ జెండానే
- కాంగ్రెస్ హయాంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎట్లుండె.. ఇప్పుడెట్లున్నది ప్రజలు ఆలోచించాలె
- గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలె
- కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలె
- రాజయ్య, కడియం కలిసిపోయి ఇక్కడ గెలుపు ఖాయమైంది
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సభ
- హాజరైన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి

8

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు



# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునిగినట్టే



చిన్నరామన్‌చర్లలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి నుదుట బొట్టు పెడుతున్న మహిళ

- సీఎం కేసీఆర్ పాలనలోనే పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి
- ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తా..
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

2

# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

6

- పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం.. శాసనసభ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం ఖాయం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు